పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి తరలిన శ్రేణులు

మేడ్చల్, మార్చి 27: తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి మేడ్చల్ మండలాలనికి చెందిన పలువురు నేతలు తరలివెళ్లారు. ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, నాయకులు భాగ్యారెడ్డి, రాజమల్లారెడ్డి, యూనస్‌పాష, రవి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సమావేశానికి వినాయకనగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌళి, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో భారీగా తరలివెళ్లారు. **-నేరేడ్‌మెట్, మార్చి 27**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశానికి ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల తో పాటు, మండల గ్రా మాల్లోని బీఆర్ఎస్ శ్రేణు లు భారీఎత్తున తరలి వెళ్లారు. పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి,ఘట్‌కేసర్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌లో పాటుగా,పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్ చైర్మన్ పావనీ జంగయ్య యాదవ్‌చ,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి వెళ్లారు. **-ఘట్‌కేసర్**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం లో మాజీ మంత్రి కేటీఆర్‌ను సన్మానించిన ఏఎస్ రావునగర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, చిత్రంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు. **-చర్లపల్లి, మార్చి 27**

రైతులు తమ పొలాల్లోకి వెళ్లే మార్గంలో అటవీశాఖ అధికారులు అడ్డంగా ఏర్పాటు చేసిన ఇనుప కంచె



ఇనుప కంచె వేయడంతో హక్కు పత్రాలతో ఆందోళన చేస్తున్న స్థానిక రైతులు

అటవీశాఖ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

పంట పొలాలకు వెళ్లకుండా అటవీశాఖ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు

కీసర, మార్చి 27: వారి వ్యవసాయ పొలాలకు రైతులు వెళ్లకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డంగా కంచె వేయడంతో రైతులు ఆందోళనకు దిగారు. కీసర లోని ముదిరాజ్ కుటుంబాలకు పెద్దమ్మ చెరువు ముందు తాతల కాలం నుంచి 10 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. ఆ పొలంలో వారు చాలా సంవత్స రాల నుంచి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. ఆ పొలాలకు వెళ్లేందుకు పెద్దమ్మ చెరువు ముందు నుంచి ఉన్న పిల్లబాట మార్గం గుండానే రైతులు వారివారి పొలాలకు వెళుతుంటారు. అయితే ఇటీవల అటవీశాఖ అధికారులు రైతుల పొలాల వెళ్లే ఆ పిల్లబాటకు అడ్డంగా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. దీంతో స్థానిక రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. తాతల కాలం నుంచి ఉన్న బాటను అటవీశాఖ అధికారులు కంచెవేసి రైతులు పొలాలకు వెళ్లకుండా చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై అటవీ అధికారు లను కలిసినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి తమ పొలాలకు వెళ్లే దారిని వదిలేసి వేరే మార్గంలో కంచెను ఏర్పాటు చేసుకోవాలని వారు కోరుతున్నారు.

సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం..

శామీర్‌పేట, మార్చి 27: వ్యవసాయదా రుల సేవా సహకార సంఘం శామీర్‌పేటలో బుధవారం 41వ సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాలకవర్గహయాంలో సంఘం 3 సంవత్స రాలుగా లాభాల్లో ఉందన్నారు. గోదా ములు, అగ్రి ఔట్‌లెట్‌లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. రైతులు సౌకర్యార్థం అలి యాబాద్, మూడుచింతలపల్లి గ్రామాల్లో ఎరువుల దుకాణం ఏర్పాటు చేశామ నారు.టీఎస్‌సీఏబీ పైలట్ ప్రాజెక్టులకు సంఘాన్ని ఎంపిక చేశారని తెలిపారు. సంఘాన్ని అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సంఘం సభ్యుడు బాబాగూడకు చెందిన పేరుపల్లి నర్సింహ మృతి చెందడంతో అతని కుమా రుడు పేరుపల్లి లక్ష్మయ్య రుణమాఫీ డబ్బులు, రూ.26 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, మేనేజర్ నర్సింలు, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రాన్ని అందజేస్తున్న వైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి, డైరెక్టర్లు.

నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

రాజబొల్లారంలో నీటి నిర్వహణ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డబ్లూఎస్ ఈఈ జ్యోతి

మేడ్చల్ రూరల్, మార్చి 27: వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జ్యోతి అన్నారు. మేడ్చల్ మండలంలోని రాజబొ ల్లారం గ్రామాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు బుధవారం సందర్శించి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సరఫరా నిర్వ హణ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఈఈ మాట్లాడుతూ వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రజలకు ఇబ్బంది కలుగకుండ చర్యలు చేపట్టాలని తెలిపారు. అందుకు గాను గ్రామంలోని బోర్లను సిద్ధం చేసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మహేందర్, ఏఈ వసుధ, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతితో అధిక దిగుబడి

మాట్లాడుతున్న రాజేంద్రనగర్ వ్యవసాయాధికారి ఎస్. మాధవిలత, పాల్గొన్నరైతులు

కీసర, మార్చి 27: సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేస్తే అధిక లాభాలు వస్తా యని రాజేంద్రనగర్ వ్యవసాయాధికారి ఎస్. మాధవిలత అన్నారు. కీసర మండ లంలోని కీసర క్లస్టర్లకు సంబంధించి రైతు శిక్షణ కార్యక్రమాన్ని భోగారం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా రైతులకు వరి,ఇతర పంటల సాగు విషయంలో సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్టే ఎరువుల వాడితే వచ్చే లాభాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాధవిలత మాట్లాడుతూ జనుము, జీలుగ, పిల్లిపిసర, పచ్చిఆకు ఎరువులుగా గ్లైరిసిరియా, వెంపతి, సీతాఫలం, జిల్లెడు కొమ్మలను బాగా వాడలన్నారు. ఎకరా నికి 50 కిలోల ఎస్ఎస్‌పీ వేసి పొలాన్ని కలియదున్నాలన్నారు. రైతులు పొలాలోల మట్టిని సేకరించి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం ఏఈఓ రాజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని సక్రమంగా చేపట్టాలి

మేడ్చల్ రూరల్, మార్చి 27: నర్సరీల్లో మొక్కల పెంపకం సక్రమంగా చేపట్టా లని డీఆర్‌డీవో పీడీ సాంబశివరావు సూచించారు. మేడ్చల్ మండలంలోని రాయి లాపూర్ గ్రామ గ్రామ ప్రత్యేక అధికారి బదిలీపై వెళ్లడంతో ఆ గ్రామ ప్రత్యేక అధి కారిగా బుధవారం పీడీ సాంబశివరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మండలంలోని రాయిలాపూర్, పూడూర్, రాజబొల్లారం గ్రామాల్లోని నర్స రీలను స్థానిక అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ నర్సరీల్లో మొక్కలను గ్రామానికి సరిపడే విధంగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీవో వినూత్న, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలోని నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో పీడీ సాంబశివరావు

కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 27: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరే ట్‌లో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ఈ టోల్‌ఫ్రీ నంబరు ఏర్పాటు చేశామన్నారు. 24 గంటల పాటు ఈ నంబరు పని చేస్తుందన్నారు. ప్రజలు ఏమైనా ఫిర్యాదు ఉన్నట్టయితే 18004252050కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. అలాగే రాజ కీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపు, ఇతర ప్రలోభాలకు గురి చేసినట్టు ఎవరైనా గుర్తించినట్టయితే వెంటనే టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

సమస్యలు తెలుసుకుంటున్న డిప్యూటీ కమిషనర్ అంజనేయులు

కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తాం..

ఉప్పల్, మార్చి 27: కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమి షనర్ ఆంజనేయులు అన్నారు. చిలుకానగర్, హబ్సిగూడ డివిజన్లలోని పలు కాలనీల్లో బుధవారం అధికారులతో కలిసి డీసీ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల విజ్ఞప్తుల మేరకు అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని బ్యాంక్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పలు సమస్యలను డీసీకి తెలియజేశారు. నీటివృథా, ధర్మపుకాల నీలో జీవీపీ పాయింట్ తొలగించాలని కోరారు. డ్రైనేజీ సమస్యలపై దృష్టిసారించాలన్నారు. అదేవి ధంగా హబ్సిగూడ డివిజన్‌లోని నందనవనం కాలనీలో అపార్టుమెంట్‌వాసుల ఫిర్యాదు మేరకు పర్య టించారు. ఈ మేరకు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటే షన్ డీఈ చందన, సూపర్‌వైజర్ సుదర్శన్, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌దే విజయం

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



తెలంగాణ భవన్ వద్ద నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 27 : మల్కాజి గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఘన విజయం సాధించడకం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధ వారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అధ్యక్షతన పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్య క్రమంలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మ య్యగారి నవీన్‌కుమార్, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో బీఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం లో జరిగిన అభివృద్ధి పనులు, పేదలకు అం దిన సంక్షేమ పథకాల కారణంగానే కూకట్‌పల్లిలో పార్టీ భారీ మెజా రిటీతో విజయం సాధించిందన్నారు. ఇపుడు అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాంగ్రెస్ పార్టీ పాలనను చూసి ప్రజలంతా మరలా బీఆ ర్ఎస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధమవుతు న్నట్లు తెలిపారు.

పార్టీ మార్పు ప్రచారం బాధాకరం..

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని.. ఇటీవల తాను ఎవరితో మాట్లా డినా ఇతర పార్టీలోకి వెళ్తున్నానని గుసగుసలు వినిపించడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కండ్లముందు కన బడుతుందని, తాను ఏ పార్టీలోకి వెళ్లడం లేదని మరోసారి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులంతా సంఘ టితంగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. నాయ కులు, కార్యకర్తలంతా బాధ్యతగా పనిచేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయ కులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌కు తరలిన కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు

దుండిగల్ : తెలంగాణ భవన్‌లో బుధ వారం జరిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియో జకవర్గం ఎన్నికల సన్నాహక సమావే శానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సమావే శంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం గెలు పుకోసం చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్

చర్లపల్లి, మార్చి 27: ఉప్పల్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందమల్ల పరమేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏఎస్‌రావునగర్ డివి జన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీ మణిపాల్‌రెడ్డి, వంజరీ ప్రవీణ్, సుదర్శ న్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌నర్సింహ, కాశ్యప్ రెడ్డి తదితరులు, ఈ కార్యక్రమంలో నాయ కులు అంజిరెడ్డి, రాఘవరెడ్డి, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తికి జైలు

మేడ్చల్, మార్చి 27 : చేతిలో బ్లేడ్, కత్తితో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తికి జైలు శిక్షను విధిస్తూ మేడ్చల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఏపీపీ కృష్ణమూర్తి కథనం ప్రకారం ...ఒక వ్యక్తి బ్లేడ్, కత్తితో తిరుగుతూ స్థానికు లను భయపెడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మార్కండేయనగర్‌కు 2023, సెప్టెంబరు 1న పోలీసులు వెళ్లారు. అక్కడ పోచమ్మ గుడి సమీపంలో మొగులప్ప ఆలియాస్ బుడ్డో ఒక చేతిలో కత్తి, మరో చేతిలో బ్లేడ్ పట్టుకొని కన్పించాడు. తన ఛాతీపై, నడుముపై, కుడి చేతిపైన కోసిన గాయాలు ఉన్నాయి. అతడి ప్రశ్నిస్తే తానే కోసుకున్నానని జేబులో నుంచి సగం బ్లేడ్‌ను తీసి, చూపించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు.

కత్తితో తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న అతడిపై కోర్టులో చార్జీషీటు దాఖలు చేశారు. ఈ కేసు తుది విచారణకు వచ్చి, నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావడంతో న్యాయమూర్తి 21 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

కిరాణం డబ్బులు అడిగినందుకు యువకుడిపై దాడి

జవహర్‌నగర్,మార్చి 27: దమ్మాయిగూడ సాయినగర్‌కాలనీలో కిరాణం డబ్బు లు అడి గినందుకు ఓ యువకుడిపై కత్తిపోట్లతో దాడి కి పాల్పడిన సంఘటన జవహర్‌నగర్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థాని కులు, పోలీసుల కథనం ప్రకారం...దమ్మా యిగూడ సాయినగర్‌కాలనీలో ఓ వ్యక్తి కిరా ణం దుకాణం నిర్వహిస్తున్నాడు.అదే కాలనీకి చెందిన మరో వ్యక్తి కొంత కాలంగా కిరాణ సమాను తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో సరుకులకు సంబంధించిరూ.2వేలు ఇవ్వాల్సి ఉండగా కిరాణ దుకాణ యజమాని సదరు వ్యక్తి తల్లికి ఫోన్ చేయగా ఇంటికి వచ్చి తీసు కుపొమ్మని చెప్పింది. దీంతో బుధవారం సా యంత్రం డబ్బులు అడిగే క్రమంలో కిరాణ దుకాణ యజమానికి, సదరు వ్యక్తి మధ్య గొడవ జరిగింది. దీంతో అక్కడే ఉన్న కత్తిని తీసుకున్న కిరాణ దుకాణ యజమానిపై సద రు వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. దీంతో స్థానికు లు కిరాణ దుకాణ యజమానిని స్థానికంగా ఓ దవాఖానలో తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠోత్సవాలు



వేంకటేశ్వర స్వామివారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, మార్చ్ 27: మియాపూర్ ప్రశాంత్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహా కుంభాభిషేక, విమాన శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం బుధవారం కనులపండువగా జరిగింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

● **మాదాపూర్:** డివిజన్‌లోని ఆదిత్యనగర్ కాలనీలోని సాయి గణేశ్ ఆలయ పునఃనిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

● **జేఎన్‌టీయూ వీసీ కట్టా నర్సింహారెడ్డి**

జేఎన్‌టీయూహెచ్‌లో హెల్త్ క్యాంపును ప్రారంభించిన వీసీ కట్టా నర్సింహారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 27 : ఆరోగ్యమే మహాభాగ్యం అని.. ముం దస్తు రోగ నిర్ధారణతో.. వైద్య సేవలు పొందాలని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్‌క్యాంపును వీసీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జేవీ నర్సింహారెడ్డిలతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్న ప్పుడే చేసే పనిలో మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్లు శోభారాణి, పద్మావతి, అధ్యాప కులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 27 : మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని పోచమ్మతల్లి ఆలయ కమిటీ, అఖిలభారత రామ్‌చరణ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, జనసేన ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయ కుడు వెంకటేశ్వర్‌రావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు.

కార్యక్రమంలో నిర్వాహకులు అర వింద్ చెర్రీ, సందీప్ ధనపాల, ఆలయ కమిటీ సభ్యులు రాంబాబు, రాంబా బునాయుడు, రాజు, శంకర్, మధు సూదన్‌రెడ్డి, మల్లి, రవికాంత్, అనిల్, నర్సింహా, శివ, వినయ్‌కాంత్, సుధా కర్,సుబ్బు,నవీన్,అంజి పాల్గొన్నారు.

కల్లు తాగించి.. వృద్ధురాలి నగలు కాజేశారు..

● నిందితులను పట్టుకున్న పోలీసులు

కుత్బుల్లాపూర్, మార్చి 27: ఓ వృద్ధురాలికి మద్యం తాగించి.. నిర్మానుష్యమైన ప్రాంతా నికి తీసుకెళ్లి ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పరారైన దంపతులు పోలీసు లకు చిక్కి కటకటపాలయ్యారు. పేట్ బషీరా బాద్ ఏసీపీ కె.రాములు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ పీర్జాదిగూడ ప్రాంతా నికి చెందిన దండుగుల మల్లేశ్(36),లక్ష్మి అలి యాస్ లలిత(35)దంపతులు. వీరు కొన్నెండ్ల క్రితం వివాహేతర సంబంధంతో ఒక్కటై కూర గాయాల అమ్మి జీవనం కొనసాగిస్తున్నారు. వ్యసానాలకు బానిసలై ఆదాయం సరిపోక చోరీలకు పాల్పడుతున్నారు. ఈనెల 22న కుత్బుల్లాపూర్‌లోని జయరాంనగర్ కల్లు కాం పౌండ్ వద్ద కుత్బుల్లాపూర్‌కు చెందిన లింగిత భూదేవి(61) అనే వృద్ధురాలు రోడ్డుపక్కన రోటీలు చేసుకొని జీవనం సాగిస్తున్నది. భూదే వితో కల్లు కాంపౌండ్‌లో మాటలు కలిపి కల్లు తాగించి జవహర్‌నగర్‌లోని తమ రెస్టారెం ట్‌లో పనిమనిషి కావాలని రోజుకు మూడు వేలు ఇస్తామని నమ్మబలికి స్నేహితుడి ఒమిని వ్యాన్‌లో ఎక్కించుకొని బయల్దేరారు. మార్గ మధ్యలో మరో వైన్స్‌షాప్ వద్ద మద్యం తీసు కొని వృద్ధురాలికి తాపించారు. దీంతో మద్యం మత్తులో ఉన్న వృద్ధురాలిని నిర్మానుష్య ప్రాం తానికి తీసుకెళ్లి మెడ, చెవులు, కాళ్లు, చేతు లకు ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అప హరించి వృద్ధురాలిని అక్కడే వదిలేసి వెళ్లారు. మద్యం మత్తు నుంచి ఆలస్యంగా తేరుకొన్న వృద్ధురాలు తాను మోసపోయానని గుర్తించి ఈనెల 24న పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కుత్బుల్లా పూర్ కల్లుకాంపౌండ్ వద్ద సీసీ కెమెరాల ఆధా రంగా ఒమిని వ్యాన్ నంబర్ తెలుసుకుని నిందితులు ఉంటున్న ఇంట్లోనే పట్టుకున్నారు. వారి నుంచి 1.4 గ్రాముల బంగారు చెవిక మ్మలు, గ్రాము రెండు గోల్డ్ నోస్‌పిన్‌లు, 13 తులాల వెండి చీలమండలు స్వాధీనం చేసు కొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. కాగా నిందితులిద్దరూ పాతనేరస్తులుగా తేల్చారు. సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ కె.విజయ వర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుల అరెస్ట్..

అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డుపై నడిచి వెళ్తున్న మహిళ మెడలోని చైన్ లాక్కుని వెళ్లిన నిందితులను బుధవారం పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. పేట్ బషీ రాబాద్ ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా భమిని మండలానికి చెందిన బగ్గ వెంకటరమణ(28), హిమండి సంతోష్ కుమార్(27) కొన్నేళ్ల కిందట నగరానికి వలస వచ్చి కొంపల్లిలో ఉంటున్నారు. వెంకటరమణ స్విగ్గీలో పని చేస్తుండగా సంతోష్‌కుమార్ ప్రైవేట్ స్కూల్‌లో బస్సు డైవర్‌గా పని చేస్తు న్నాడు. వచ్చే డబ్బులు సరిపోక వారు చోరీల కు పాల్పడుతున్నారు. ఈనెల 21న బైక్‌పై అల్వాల్ వేంకటేశ్వరస్వామి ఆలయ సమీ పంలో మధ్యాహ్నం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న తల్లీకూతురును గమనించారు. తల్లి మెడలో ఉన్న రూ. 3 లక్షల విలువ చేసే 3.7 తులాల బంగారు చైన్‌ను లాక్కొని పరార య్యారు. బాధితురాలు అల్వాల్ పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసు కొన్న పోలీసులలు నిందితులను కొంపల్లిలో పట్టుకున్నారు. వారి వద్ద చైన్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహానాన్ని స్వాధీనం చేసు కొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నకిలీ పత్రాలతో చీటింగ్.. నిందితుడికి జైలు

జగద్గిరిగుట్ట, మార్చి 27 : నకిలీ డాక్యుమెంట్ల సృష్టించి రుణం తీసుకున్న వ్యక్తికి కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. జగ ద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరం గల్ జిల్లా దేవరుప్పల మండలం కడవెండి గ్రామానికి చెందిన పెద్ది రవి (38) చంద్రగిరినగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసేవాడు.

ఈ క్రమంలో అదేప్రాంతానికి చెందిన లత అనే మహిళ తన భర్త చనిపోవడంతో వచ్చిన రూ.10లక్షలు ఇన్స్యూ రెన్స్ సొమ్మును 2012లో రవికి అప్పుగా ఇచ్చింది. ఆమెను నమ్మించేందుకు తనకు ఆయోధ్యనగర్‌లో ప్లాట్ ఉందని తప్పుడు పత్రాలు, బ్యాంకు చెక్కు ఇచ్చాడు.

కొన్నాళ్ల తర్వాత బాధితురాలు ఆరా తీయగా తనకు ఇచ్చినవి నకిలీ పత్రాలుగా తేలింది.

ఈ విషయమై రవిని నిలదీయగా బెదిరింపులకు పాల్ప డ్డాడు. దీంతో బాధితురాలు కూకట్‌పల్లి మెట్రోపాలిటన్ కోర్టును ఆశ్రయించగా విచారణ